
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
09 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :






## జోరందుకున్న మొదటి విడత ఎన్నికల ప్రచారం

**చండూరు డిసెంబర్ 8 (జనంసాక్షి)**

లిచండూరు మండలంలోని గ్రామాలలో గ్రామపంచాయతీ ఓట్ల బాగోతం నడుస్తోంది. ఐదారేళ్లుగా ఏనాడు కనిపించని వాళ్లు ఉదయం ఆరు గంటలకే తలుపు తడుతున్నారు. అన్నా.. అక్కా.. అమ్మా అని ప్రేమ ఒలకబోస్తున్నారు. ఏనాడూ సింగిల్ చాయ్ తాపించనోడు ఉదయం పది గంటలకు కోటర్ చేతిలపెడుతున్నాడు. లంచ్ టైంకి చికెన్ బిర్యానీ తిందురా.. అని పిలుస్తున్నాడు. గెలిచినంక ఏం చేయాలో వాళ్లు ప్లాన్ తోనే ఉంటారు. ప్లాన్ లేనిదల్లా గ్రామ ప్రజలకే... అయినా.. మనం నివసించే గ్రామం గురించి ఆలోచించం. అవన్నీ మనకెందుకు ? మన ఓటుకు నోటు.. కోటరిస్తే చాలంతే!లి

**గ్రామాలలో మందు, విందు అభ్యర్థుల చేతుల్లో ఓటరు చిత్తు...**

పంచాయతీ ఎన్నికల మొదటి విడత కు సంబంధించి చండూరు మండలం లోని గ్రామాల్లో ప్రచారం జోరందుకుంది. అభ్యర్థులు ఇంటింటి ప్రచారం చేస్తూ... మద్దతు కూడగడుతున్నారు. ఈ నెల 11న గురువారం మొదటి విడత ఎన్నికలు జరుగనున్నందున ఆ అభ్యర్థులకు ఖర్చు గట్టిగానే ఉండనుంది. ఇప్పటిదాకా పప్పన్నంతో నెట్టుకువచ్చిన అభ్యర్థులకు చాలా చోట్ల మాంసాహారం పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్యాహ్నం చికెన్ రైస్, చికెన్ బిర్యానీ లేదంటే పోటీ గట్టిగా ఉన్నచోట మేకపోతుల తలలు తెగనున్నాయి. రాత్రికి మందు, విందు ఇచ్చేందుకు అభ్యర్థులు రెడీ అవుతున్నారు. రోజంతా విందులు సాగనున్నాయి. యువతకు కాటన్ల కొద్దీ బీర్లు తీసుకెళ్తున్నారు. రోజూ చీప్ లిక్కర్ తాగేవాళ్లు కూడా బ్రాండ్ మారుస్తున్నారు. బీర్ తాగని వాళ్లు కూడా అవే కావాలంటున్నారు.

**ఉదయం 6 గంటల నుంచే**

అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచే ఇంటింటి ప్రచారం మొదలవుతోంది. **మిగతా 9లో**



## పోలింగ్ కేంద్రాల్లాలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

పోలింగ్ కేంద్రాల్లాలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మద్దిరాల, చిన్ననెమిల,తుంగతుర్తి మండలం కొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మామిండ్లమడవ, జి.కొత్తపల్లి, కుంటుపల్లి, కుక్కడం, గుమ్మడివెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యులు ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో ఫ్యాన్స్, లైట్స్,టాయిలెట్స్, ర్యాంప్, మంచి నీటి వసతి లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలనీ సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి...పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతానికి పైగా మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులను కోరారు.చిననెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్ లో చదువుకుంటున్న విద్యార్థులతో సిలబస్ గురించి,వార్షిక పరీక్షలకు ఎలా చదువుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకున్నారు,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాగా చదివి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణతవ్వాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు సత్యనారాయణరెడ్డి,శేషు కుమార్,తహసిల్దార్ అయేషా పర్వీన్, దయానందం, మండల ప్రత్యేక అధికారి నాగయ్య, పంచాయతీ సెక్రెటరీ షాహిది, తేజస్వి,ఉపాధ్యాయులు శ్రీను,జ్వాల, సల్మాన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల చిత్రహింస తోనే రాజేష్ మరణం

- న్యాయం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేటీఆర్ ను కలుస్తా
- ఎస్పీ కి మరోసారి ఫిర్యాదు
- బుధవారం సూర్యాపేటలో రౌండ్ టేబుల్ సమావేశం
- మంత్రి ఉత్తమ్ స్పందిస్తాడనే నమ్మకం ఉంది
- తాడోపేడో తేల్చుకునేందుకు కార్యాచరణ రూపకల్పన
- కోదాడలో విలేకరులతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

9

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పథకం సాధించిన పంతంగి వేద గౌడ్




**మర్రిగూడ, డిసెంబర్ 8 (జనంసాక్షి)**

మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పంతంగి వేద డిసెంబర్ 6, 7 తేదీలలో సంగారెడ్డి జిల్లా లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో కిక్ లైట్ విభాగం మరియు లైట్ కాంటాక్ట్ విభాగం రెండింటిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచి రెండు స్వర్ణ పతకాలు గెల్చుకుంది. పంతంగి వేద తెలంగాణ కిక్‌బాక్సింగ్ టీం కోచ్ వై. రాజు వద్ద శిక్షణ పొందుతూ ఈ విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు , కోచ్ మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న భవిష్యత్తు కాలంలో ఇంకా మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.



## బోరు స్టాటరు, కరెంటు వైరు చోరీ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**చండూరు డిసెంబర్ 8 (జనంసాక్షి)**

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో ఆదివారం రాత్రి నాతాల జగాల్ రెడ్డి వ్యవసాయ బోరు మోటారుకు సంబంధించిన స్టార్టరు, కరెంటు వైరును గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి చోరీ చేశారని జగాల్ రెడ్డి తెలిపారు.జరిగిన ఘటన పై స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ కక్ష లతోనే తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.తక్షణమే దోషులను గుర్తించి చట్ట రీత్యా చర్య తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.



## మత విశ్వాసాలకు విరుద్ధంగా క్రిస్టియన్ దేవుళ్ళకి హిందూ విద్యార్థులతో పూజలు

### ఆగ్రహించిన హిందూ యువకులు

**చండూరు డిసెంబర్ 8 (జనంసాక్షి)**
చండూరు లోని క్రిస్టియన్స్ విద్యాసంస్థ అయిన మరియానికేతన్ స్కూల్ లో హిందువుల విద్యార్థులతో క్రిష్టియన్ దేవుళ్ళకి పూజలు చేయిస్తూ... విద్యార్థుల తో గత వారం రోజుల నుండి కొబ్బరికాయలు తెచ్చి కొట్టిస్తున్నారని ఆ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక హిందూ యువకులు వెళ్ళి పాఠశాల యాజమాన్యం తో మాట్లాడి విద్యా సంస్థలు విద్యార్థులకు వారి సొంత మత విశ్వాసాలకు విరుద్ధంగా చేయకూడదని ఎందుకంటే ఇది రాజ్యాంగంలోని మత స్వేచ్ఛ హక్కుకు సంబంధించిన విషయమని హెచ్చరిచటం జరిగింది. పాఠశాల యాజమాన్యం కూడ ఇలా ఇంకోసారి జరగనివ్వము అని హామీ ఇవ్వటం తో సమస్య సర్దుమనిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక హిందూ యువకులు భూతరాజు స్వామి, పేర్ల గణేష్, దోటి అశోక్, దోటి హరీష్, దోటి శంకర్, గండూరి శివ, జిట్టగోని రామ్, శికిలమెట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంత వరకు గ్రామ అభివృద్దే ధ్యేయంగా సేవ చేస్తా

### పాల్వాయి రమాదేవి శ్రవణ్



**చండూరు డిసెంబర్ 8 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా చండూరు మండల పరిధిలోని ఇడికూడ గ్రామంలో బీ.ఆర్.ఎస్, బీ.జే.పీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి రమాదేవి శ్రవణ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ మంత్రి, దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలకు అనుగుణంగా ఆయన కోడలుగా తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పాటు గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు కాకుండా తన సొంత నిధులతో గ్రామంలోని సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల విధుల నిర్వహణ పై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ



**మిర్యాలగూడ, డిసెంబర్ 08,( జనంసాక్షి)**
స్థానిక సంస్థలను బలోపేతం చేసే గ్రామపంచాయతీలకు డిసెంబర్ 14 వ తారీకున పోలింగ్ ప్రక్రియ పై ఎన్నికల అధికారులకు సోమవారంమిర్యాలగూడ లోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య ద్వారా నిర్వహించామని దీనిని అందరూ రిటర్నింగ్ అధికారులు అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై ఆదర్శ ప్రవర్తన నియమావళి, పోటీ చేసే అభ్యర్థుల యొక్క లెక్కలు వారి ప్రచార కార్యక్రమాలపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని,ఎన్నికలకు సంబంధించిన ఫార్మ్ -25 (బ్యాలేట్ పేపర్ అకౌంట్) పి ఓ డైరీ,పి ఓ డిక్లరేషన్ లను పూరించడం,వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగిం చుకునేటట్లు చూడాలని, రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ సంబంధించిన ఫామ్ 26, 27, 28 తో పాటుగా గెలిచిన అభ్యర్థులకు ఎలక్షన్ ధ్రువీకరణ పత్రం ఫామ్ 29 లనుఅందజేయాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి,ఎంపీ ఓ రమేష్ మండల పరిషత్ సూపరిండెంట్ కరుణాకర్,ఫెరోజ్ పాల్గొన్నారు.

### రిటర్నింగ్ ఆఫీసర్ నుండి బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ధృవీకరణ పత్రం తీసుకున్న ఎడ్ల వెంకట్ రెడ్డి





**భువనగిరి రూరల్, డిసెంబర్ 8(జనంసాక్షి)**
బి ఎన్ తిమ్మపురం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఈ రోజు రిటటర్ని%శీ%గ్ ఆఫీసర్ నుండి బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ధృవీకరణ పత్రం తీసుకున్న ఎడ్ల వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఏకగ్రీవ ఎన్నికకు పార్టీలకు అతీతంగా సహకరించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు,గ్రామ యువకులకు, అక్కచెల్లెమ్మలకు, అందరికి పేరుపేరునా నా నమస్సుమంజలి తెలియజేస్తున్ననని అన్నారు. ఇక నా తక్షణ కర్తవ్యం ప్రభుత్వ సహకారంతో మన అన్ని రకాల నష్టపరిహారాన్ని రాబట్టడం, మరియు నూతన గ్రామాన్ని అన్నిరకాలుగా అన్ని హంగులతో అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. అలాగే వారితోపాటు 2వ వార్డు కవిత, 6వ వార్డు జిన్నా నరసింహా, ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమంలో ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మరియు బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత శారద ఆంజనేయులు, మరియు సమ్మ, మోరే నర్సిరెడ్డి, డొంకేన అశోక్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



### తనను గెలిపిస్తే ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో

## గ్రామ అభివృద్ధికి కృషి

**మిర్యాలగూడ, డిసెంబర్ 8 (జనంసాక్షి)**
మిర్యాలగూడ మండలం, సుబ్బారెడ్డి గూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మంద సైదులు గెలుపు కోసం సుబ్బారెడ్డి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు, వివిధ వార్డ్ ఇంచార్జ్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గడపగడప తిరుగుతూ ప్రజలను మమేకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి చెందిన కత్తెర గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మంద సైదులు మాట్లాడుతూ సుబ్బారెడ్డి గూడెం గ్రామం నుండి ఎంతోమంది రాజకీయాల్లోకి వచ్చారని, కానీ గ్రామం అభివృద్ధి మాత్రం కుంటుపడిందని ఈసారి తనను గెలిపిస్తే ఖచ్చితంగా గ్రామాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో అభివృద్ధిలోకి తీసుకురావడంతో పాటు గ్రామంలో అన్ని వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ యువత కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి వారికి ఉపాధిని కల్పించేందుకు కృషి చేయడంతో పాటు అనునిత్యం ప్రజలతోనే ఉంటానని తెలిపారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, రామాంజి సైదులు, మంద రమేష్, ఆదిమల్ల నగేష్, మారగోని లింగయ్య, కూరాకుల నాగరాజు, రామంజి నాగరాజు, మంద రమేష్, వీరమల్ల వెంకన్న, తిప్పన శివయ్య, మచ్చ సాయిలు, ఇంద్ర పల్లి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలుఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : సర్పంచ్ అభ్యర్థి ఇమ్మడి జయ కుమార్



**నూతనకల్ డిసెంబర్ 8 (జనంసాక్షి)**
ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి, మౌలిక వసతుల రూపకల్పనకు అహర్నిశలు కృషి చేస్తానని మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామ మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇమ్మడి జయకుమార్ అన్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గ్రామ నాయకులు తనను ఆశీర్వదించి సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చొరవ తీసుకుంటానని,గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార మార్గాన్ని ఎంచుకొని కార్యసాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కొరకై వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలంతా అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మిత్రపక్షాల పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ దే : ఆర్జేసి కృష్ణ





**రఘునాథపాలెం (జనంసాక్షి) :** తండాలను గ్రామ పంచాయతీ లు గా చేసిన ఘనత కేసీఆర్ దేనని, రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీలిపించి గ్రామాల అభివృద్ధి కి సహకరించాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు. రఘునాథ పాలెం మండల పరిధిలోని బద్యా తండా,పరికలబోడు తండా , ఈర్లపుడి,పంగిడి,కెవి బంజర తదితర గ్రామాల్లో పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థులు గా పోటీ చేస్తున్న పెంట్యా, బద్రు,అనసుర్య, సోలీ,సరిత ల విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ మండల అధ్యక్షులు వీరూ నాయక్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో కృష్ణ మట్లాడుతూ గ్రామాలలో బిఆర్ ఎస్ హయాంలో రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా ఏమి జరగలేదన్నారు. ఆనాడు గ్రామాల్లో సీసీ రోడ్లు, మిషన్ భగీరథ ద్వారా మంచినీరు, పల్లె ప్రకృతి, రైతు వేదుకలు, స్మశాన వాటికలు తో పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. మండలంలోని గ్రామాలు మరింత అభివృద్ధి చెందేందుకు బిఆర్ఎస్ మద్దతు ప్రకటించిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు.అనంతరం ఈర్లపూడి గ్రామంలో మాజీ ఎం.ఎల్.ఏ.మదన్ లాల్ వదిన బానోత్ కళావతి ని కలిసి ఎన్నికల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవి, మనోహర్ రెడ్డి రవిప్రకాష్, జాన, సంజీవరావు, చిన,రవి,రాజా,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సభ్యుడు పుల్లయ్య మృతి



**ఖమ్మం (జనంసాక్షి)** నగరంలోని 15వ డివిజన్ కొత్తగూడెం సిపిఐ శాఖ సభ్యులు గంధం పుల్లయ్య (68) మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తె లు ఉన్నారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తో పాటు పలువురు నాయకులు సోమవారం పుల్లయ్య భౌతికాయాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం పుల్లయ్య నిరంతరం కృషి చేశారని –ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. సిపిఐ నిర్వహించిన పలు పోరాటాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారన్నారు. కుటుంబ –సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, కొత్తగూడెం మత్స్యసహకార సంఘం అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, నాయకులు పొట్టా ప్రసాద్, కర్రి హుస్సేన్, కర్రీ కృష్ణ, చలపతి, కర్రీ వెంకటేశ్వర్లు తదితరులు పుల్లయ్య భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## బాలికలు స్వశక్తితో ఎదగాలి

**దేవరకొండ, డిసెంబర్ 08(జనం సాక్షి)** బాలికలు స్వశక్తితో ఎదగాలని,బాలికలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్స్ వ్యవస్థాపకులు సంతోష్, యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ ఖాజా ఖైరత్ అలీ తెలిపారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్స్ మరియు యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఇన్నైట్ వారి ఆర్థిక సహకారంతో 12వేల రూపాయల విలువ గల శానిటరీ ప్యాడ్స్ ఉచితంగా అందజేశారు. వెంట్స్ ట్రూ వాల్ హైజినిక్ కు సంబంధించి అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రెబక,జయ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడుతా ఆశీర్వదించండి

### దండు మల్కాపురం కాంగ్రెస్ అభ్యర్థి ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్



**చౌటుప్పల్ డిసెంబర్ 8(జనంసాక్షి)** తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈడ్దుల మస్తాన్ బాబు గ్రామ ప్రజలను కోరారు. సోమవారం దండు మల్కాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించిన మస్తాన్ బాబు యాదవ్, మాట్లాడుతూ.. గ్రామంలో దళిత, బిసి,వెనుకబడిన తరగతుల చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఎంతోమంది చదువుకుని గ్రామంలో నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారికి స్థానిక పరిశ్రమలలో ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు.చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు.గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసంఅహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి కుంటుపడింది

### బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు,దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గిర్కటి నిరంజన్ గౌడ్



**చౌటుప్పల్ డిసెంబర్ 8 (జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని దండు మల్కాపురం గ్రామ భీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు ప్రగతిపథంలో దూసుకెళ్లాయని, తెలంగాణ ఏర్పాటు తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించాయని అన్నారు. పల్లెల విజయ సోపానాలు దేశంలోనే మార్మోగాయని. జాతీయ అవార్డులు వరుస కట్టాయని తెలిపారు. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో వాటి ముఖచిత్రమే మారిపోయిందని, పారిశుధ్యం మెరుగుపడిందని, ప్రకృతి వనాలతో పచ్చదనం విచ్చుకున్నదని, సీసీ రోడ్లు డ్రైనేజీలు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులతో పల్లెటూరు సరికొత్త శోభను సంతరించుకున్నది అన్నారు. అలాంటి గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని తెలిపారు.అభివృద్ధికి ఆమడదూరంలో గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని అన్నారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొనడంతో ప్రభుత్వం ఏ మేరకు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిందో అర్థమవుతున్నదని అన్నారు. భీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు నేడు అసలు కనిపించడం లేదని గ్రామాలలో ఉండే ప్రజలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా చౌటుప్పల్ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు ఆలోచించి గ్రామాలను అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కేవలం భీఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో చౌటుప్పల్ మండలంలోని గ్రామాలలో భీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి, మనసారా ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విత్తనాల బిల్లు 2025 - విద్యుత్ బిల్లు 2025ప్రతుల దగ్ధం



**కోదాడ,( జనంసాక్షి):** కోదాడ లాల్ బంగ్లాలో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో విత్తనాల బిల్లు, విద్యుత్ బిల్లు ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి మాట్లాడుతూ విత్తనాలు తయారు చేసుకునే హక్కు1966 విత్తన చట్టం,1983 విత్తన నియంత్రణ చట్టం స్థానం లో బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా 2025 వ విత్తన ముసాయిదా బిల్లును మోడీ ప్రభుత్వం విడుదల చేసింది. కార్గిల్, మోనోశాంటో,మహికో లాంటి పేటెంట్ హక్కుగల విత్తనాలనే వాడాలనేది ఈ బిల్లు ఉద్దేశమని అందుకే ఈ బిల్లును వ్యతిరేకించాలని అన్నారు. 2025 విద్యుత్ ముసాయిదా బిల్లు ప్రస్తుత విద్యుత్ వ్యవస్థను ప్రైవేటీకరణ, వాణిజ్యీకరణ కేంద్రీకరణ కోసం రూపొందించబడిందని అన్నారు. సామాజికరణ వ్యవస్థగా కొనసాగుతున్న దీనిని అంబానీ, ఆదానీలకు అప్పగించే కుట్రలు చేస్తున్నారు. స్లాబ్ సిస్టం, క్రాప్ సబ్సిడీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయకార్యదర్శి వి నరసింహారావు,పోకల మైసయ్య, విజయ్,వీరబాబు, రవితేజ, ఖాసిం, చోటు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధిని సాధిస్తా

## తూప్రాన్ పేట బిఆర్ఎస్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్

**చౌటుప్పల్ డిసెంబర్ 8 (జనంసాక్షి)**
ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే తూప్రాన్ పేట గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తూప్రాన్ పేట భీఆర్ఎస్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఉద్యోగాలు లేక ఎంతోమంది నిరుద్యోగులుగా ఉన్నారని వారిని స్థానిక పరిశ్రమలలో పరిశ్రమ యజమాన్యంతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. గ్రామంలో ఎక్కడైతే సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి నోచుకోలేదో అక్కడ అట్టి నిర్మాణాలు చేపడతానని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో మహిళా సంఘ భవనాలు అసంపూర్ణంగా ఉన్నాయని వాటిని పూర్తి నిర్మాణం చేపట్టేలా చూస్తానని తెలిపారు. గ్రామంలో జాతీయ రహదారికి ఇరుపక్కల గ్రామం ఉండడంతో ఒకపక్క వాహనదారులకు మరోపక్క పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలకు అది నిలయంగా మారిందని, అట్టి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. చుట్టూ పరిశ్రమలు ఉన్న ఇప్పటివరకు గ్రామానికి సి ఎస్ ఆర్ నిధులు వస్తున్నాయో



రావటం లేదో గ్రామ ప్రజలకు అర్థం కావడం లేదని అన్నారు. కచ్చితంగా సి ఎస్ ఆర్ నిధులను గ్రామానికి తీసుకువచ్చి వాటి ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. గ్రామంలో ఎక్కడ ఉన్న సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. ఆనాటి నుండి పాలకులు గ్రామ ప్రజల ఓట్లను దండుకుంటున్నారే తప్ప ఎవరు కూడా గ్రామ సమస్యలు తీర్చలేక పోవడం విశేషం అన్నారు. సమస్యలు తీరాలంటే ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే నాయకుడు ఈ గ్రామం ప్రజలు కోరుకుంటున్నారని, వారు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా, రాష్ట్రంలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారనే నమ్మకం కచ్చితంగా ఉందని అన్నారు. వారు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల భీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్పేట కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు బక్కతట్ల లింగస్వామి, భీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం రమేష్, కార్యదర్శి చంచల భరత్, బక్కతట్ల శ్రీకాంత్, బుజ్జి స్వామి, ఎర్ర శ్రీధర్, వంటల ప్రవీణ్,బక్కతట్ల లింగస్వామి, బొజ్జ అజయ్, మనేమ్మ, బుచ్చమ్మ, సందమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లి ఫౌండేషన్ స్కాలర్షిప్‌కు ఎంపికైన గొట్టిపర్తి పాఠశాల విద్యార్థులు

**తుంగతుర్తి డిసెంబర్ 8 (జనంసాక్షి)**
చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నెల్లి ఫౌండేషన్ స్కాలర్షిప్ కు గొట్టిపర్తి పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయ మని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి, శ్రీహరి అన్నారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులకు నెల్లి ఫౌండేషన్ స్కాలర్షిప్ లను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదువును ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే జీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు, పాఠశాలలో చదువులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రమ్య(10వ తరగతి) 4000/- రంజిత (9వ తరగతి) 4000/- సలోమి (9వ తరగతి) 3500/- స్వప్న (8వ తరగతి) 2000/-రూపాయలను చెక్కులను పంపిణీ చేశారు,విద్య ఒక్కటే మన జీవితాలను మార్చే ఆయుధం అనీ ,అందరూ చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఆలకుంట్ల యాకన్న, మిట్టగడుపుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్స్ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు




**భువనగిరి, డిసెంబర్ 8 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండవ ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2025 హైదరాబాద్ లోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం కి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. అందులో గోల్డ్ మెడల్స్ సాధించినవారు సల్మా, ఫాతిమా, ఉజైర్ బాబా, శశాంక్ బాల,సిల్వర్ మెడల్స్ హరిశంకర్ సమాన్యా, చేతన్ బాల బ్రాంజ్ మెడల్స్ లో రిషిక్ మరియు విగ్నేష్ లో సాధించారు.వారిని పాఠశాల కరస్పాండెంట్ రఘు, అఖిల అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని కోరారు. అనంతరం వారు బంగారు భవిష్యత్తును బాటలు వేసుకుంటారని అన్నారు.

# సర్పంచ్ గా అవకాశమిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

## మిగిలిపోయిన పనుల పూర్తి కై మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా..

## రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందుగుల సువర్ణ హామీ..

**కనగల్, డిసెంబర్ 8 (జనంసాక్షి)**



గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రామచంద్రాపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందుగుల సువర్ణ-వెంకటేశం హామీ ఇచ్చారు. సోమవారం పార్టీ నాయకులు, వార్డు లలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బొట్టును పెట్టి ఓటును అభ్యర్థించారు. గ్రామంలో పరిష్కారానికి నోచుకోని సిసి రోడ్లు కానీ, రామచంద్ర పురానికి పరిసర ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న రోడ్లను పక్కా రోడ్లుగా ఏర్పాటు చేసుకోవడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు చేయించి సమస్యను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి వ్యక్తి సమస్యను నా సమస్యగా గుర్తించి వారితో ఒకడిగా ఉంటూ పరిష్కారం చేస్తానన్నారు. మా యొక్క గ్రామం మారుమల ప్రాంతంలో ఉన్నప్పటికీ బ సుసౌకర్యంతో పాటు, రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో సులభంగా అమ్ముకునే విధంగా రవాణా మార్గాలను ఏర్పాటు కై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో కోతుల బెడద విపరీతంగా ఉండడం, రైతుల పంటలపై దాడులు చేసి నష్టం జరుగుతున్న సమయంలో సొంత ఖర్చులతో వాటిని గ్రామం నుంచి తరలించేలా చేశానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర్నుంచి గత రెండు సంవత్సరాల లో అర్హత గలిగిన ప్రతి వ్యక్తికి కొత్త రేషన్ కార్డు మంజూరు, పేదవాడికి వైద్య ఖర్చుల కింద ముఖ్యమంత్రి సహాయనిధి ఇప్పించడం, పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పథకం అందేలా సహాయ సహకారాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్

నూతనకల్ డిసెంబర్ 8 (జనం సాక్షి)
స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రభావాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు, సోమవారం నూతనకల్ మండల పరిధిలోని ఎర్రబహాడ్ గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై కళాజాత ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని దాన్ని మద్యం, డబ్బు తదితర ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు , గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తి సర్పంచ్ పదవికి ఉంటుందని, అలాంటి అర్హుడైన అభ్యర్థిని ఎన్నుకోవాలని అన్నారు, సమర్థుడైన వ్యక్తిని సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, గంజాయ్, డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము. గంట బిక్షపతి. గద్దం ఉదయ్.మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. సిరిపంగి రాధ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాసం అందజేసిన భక్తుడు

**హాలియా డిసెంబర్ 8 జనంసాక్షి :**
హాలియాలోని సాయి మందిరంలోని మూగజీవాలకు అనుముల. మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన సాయి భక్తుడు గన్ని శ్రీనివాసరావు సోమవారం నాడు 55 కట్టల పశుగ్రాస



అందజేశారు ఈ సందర్భంగా సాయిబాబా గుడి చైర్మన్ తే లపోలు శేఖర్ శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ గా చొక్కారపు విజయ్ కుమార్

**రామన్నపేట, డిసెంబర్ 8 (జనంసాక్షి):**



పీ ఆర్ టీ యు రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ గా యాదాద్రి జిల్లా రామన్నపేట కు చెందిన చొక్కారపు విజయ్ కుమార్ ని నియమించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పుల్గం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు. చాలా సంవత్సరాల నుండి పి ఆర్ టి యు సంఘానికి ఆయన సేవలను గుర్తించి, ఈ పదవి ఇచ్చినట్లు వారు ఒక ప్రకటన లో తెలిపారు. సోషల్ మీడియా రాష్ట్ర చైర్మన్ గా నియామకం కాబడిన విజయ్ కుమార్ కు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చొల్లేటి రాజన్ బాబు యాదాద్రి భువనగిరి జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ బీమిడి ఉపేందర్ జీ రామన్నపేట మండల శాఖ అధ్యక్షులు లింగాచారి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహీం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట మండలంలోని రామ్లతండా, రూప్ల తండా, జాటోత్ తండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఆ గ్రామాల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, ధాన్యముకు మద్దతు ధర వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పొలగాని బాలు గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అనంతుల యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిండిగ విజయ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, రేగటి వెంకటేష్



**తుంగతుర్తి డిసెంబర్ 8 (జనంసాక్షి)** బండరామారం ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేగటి వెంకటేష్ అన్నారు, సోమవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని తనను గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు మంచినీటి సమస్య, డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్తు లైట్లు తదితర మౌనిక వసతులతో పాటు అన్నిహంగులతో కూడిన నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం త్వరితగతిని పూర్తి అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నందున తుంగతుర్తి శాసనసభ్యునిగా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండ డం ప్రజలు గమనించాలని అన్నారు, అభివృద్ధి నిధులు రావాలంటే అధికార పార్టీ అండదండలున్న వ్యక్తిని సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. తనకు గ్రామంలో అన్ని వర్గాల నుండి ఆదరణ లభిస్తున్నదని అన్నారు. ముఖ్యంగా మహిళలనుండి విశేష స్పందన ఉందన్నారు. తన గెలుపు కోసం కృషి చేస్తున్ననాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, తన గెలుపు పై పూర్తి ధీమా వ్యక్తం చేశారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

### సూర్యాపేటలో ఫ్యాబ్రిక్ స్పా సర్వీసెస్ ప్రారంభం

**సూర్యాపేట(జనంసాక్షి):** వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని పాస్టర్లు రెవ.డా.సిన్హా, రెవ.డా.ప్రభుదాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల కెనరా బ్యాంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబ్రిక్ స్పా డ్రై క్లీనింగ్ అండ్ లాండ్రీ సర్వీసెస్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు నమ్మకమైన సేవలను అందించి మరింతగా అభివృద్ధి చెందాలని అన్నారు. అనంతరం ఫ్రాంచైజ్ నిర్వాహకులు గోపికృష్ణ మాట్లాడుతూ ఫ్యాబ్రిక్ స్పా డ్రై క్లీనింగ్ అండ్ లాండ్రీ సర్వీసెస్ వివిధ నగరాలలో సేవలందిస్తున్న ప్రముఖ ఫ్యాబ్రిక్ కేర్ సంస్థ అని తెలిపారు. బ్లీచింగ్ అండ్ వైటనింగ్, డ్రై క్లీనింగ్, స్టెయిన్ రిమూవల్, స్టీమ్ ప్రెస్, కార్పెట్ కర్టెన్స్ టాయ్స్ అండ్ బాగ్స్ క్లీనింగ్, శారీ పాలీసింగ్, స్టిచ్చింగ్ అండ్ దార్నింగ్ వంటి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. డోర్ స్టెప్ పికప్ అండ్ డెలివరీ సౌకర్యం కలదన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, నైన్ స్టెప్ ప్రాసెస్ సిగ్మా కేర్ తమ ప్రత్యేకతలు అని తెలిపారు. యాప్ ద్వారా కూడా తమ సేవలను పొందవచ్చని తెలిపారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, బిషప్ సల్మాన్ రాజ్, రెవ.డా.శాంసన్ మామిడి, రెవ.సామెల్ కిరణ్, రెవ.అజర్య, రెవ.బాబురావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఊర్మిళ, ఫ్యాబ్రిక్ స్పా సర్వీసెస్ జోనల్ ఇంచార్జ్ మయప్ప, టీమ్ లీడర్ మహేష్, అంబేద్కర్ నగర్ విశ్వాస ప్రార్థన మందిరం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ఒక్క ఛాన్స్ ఇస్తే బొత్తలపాలెంను జిల్లాలోనే

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సేవలో ముందుండే వారికి పట్టం కట్టాలి
- గెలిచిన ఏడాది కాలంలోనే సమస్యలకు చెక్ పెడతా

సర్పంచ్ అభ్యర్థి పడిగపాటి సైదిరెడ్డి



**మిర్యాలగూడ,డిసెంబర్ 8 (జనంసాక్షి)** తనకు సర్పంచిగా అవకాశం ఇస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు నిజాయితీగా కంకణబద్ధుడిగా పని చేస్తానని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పడిగపాటి సైదిరెడ్డి కోరారు. సోమవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 20 ఏళ్లుగా గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కేవలం రాజకీయాల సమయంలోనే గ్రామములో ఉంటూ ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి వెళ్లిపోయే వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అనునిత్యం ప్రజలతో మమేకమైన తనకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆయన వెంట సీనియర్ నాయకులు రాంపాల్ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, రామయ్య, బిక్షం, పద్మ, సైదమ్మ, మధు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న పైళ్ళ చందన వెంకట్ రెడ్డి



**రామన్నపేట, డిసెంబర్ 8 (జనంసాక్షి):** ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకురాలిగా ఇస్కిల్ల గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం1, 5,7వ వార్డులో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఒకసారి తనకు సర్పంచ్ గా అవకాశము కల్పించాలని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తనకు గ్రామ ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజలను ఓటు అభ్యర్థించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ పైళ్ల పద్మజ మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



### ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి

# మాస కళ్యాణం

**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో సోమవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, సోమా సుమన్, వరగాని వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమా ధనుంజయ్, కృష్ణమూర్తి,పబ్బా రామ్మూర్తి, చంద్రశేఖర్, దేవరశెట్టి సోమయ్య, ఇల్లెందుల నవీన్, అంతటి దినేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దగూడెం అభివృద్ధికి నిరంతర కృషి

- గ్రామాభివృద్ధితో పాటు దేవాలయాల పరిరక్షణకు ప్రాధాన్యం
- సర్పంచ్ అభ్యర్థి పక్కీర్ లత నర్సిరెడ్డి హామీ

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** మండలంలోనే పెద్దగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పక్కీర్ లత నర్సిరెడ్డి పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవే తన ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలు అవకాశం ఇస్తే గ్రామంలోని దేవాలయాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటానని పేర్కొన్నారు. పంతులుల నియామకం, దుపదీప%-%నైవేద్యాల నిర్వహణ, ఆలయాల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించి దేవాలయాలు సక్రమంగా నడిచేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ



పంచాయతీ సిబ్బంది సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి పెడతానని, వారికి జీతాల పెంపు కోసం కృషి చేస్తానని వెల్లడించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రతిరోజూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారాలు సాధించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద గ్రామానికి 32 ఇళ్లను మంజూరు చేయించినట్లు ఆమె గుర్తు చేశారు. అలాగే గ్రామ ప్రధాన ఊరి మధ్యలో ప్రవహించే కాలువను ప్రతి మూడు నెలలకోసారి శుభ్రపరిచేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పక్కీర్ లత నర్సిరెడ్డి స్పష్టం చేశారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో సేవ చేస్తా

## కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సర్వీ వెంకటేష్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** ధర్మారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సర్వీ వెంకటేష్ తెలిపారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి పూర్తి అంకితభావంతో పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడిన వెంకటేష్, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. ఈ పథకాలు నేరుగా పేదల వరకు చేరడంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని విమర్శించిన ఆయన, ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.





కొండమల్లేపల్లి మండల పరిధి గుమ్మడవల్లి గ్రామానికి చెందిన జెల్ల సత్తయ్య, జెల్ల నర్సింహ, పంగ రవి తోపాటు అయిదు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చనబోయిన యాదయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆదిరాల రమేష్. వారివెంట మారం వెంకట్ రెడ్డి, షేక్ జహంగీర్, శంకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

# ఉప సర్పంచ్ పదవికి భారీగా పెరిగిన డిమాండ్

**చింతలపాలెం(జనంసాక్షి)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా తీవ్ర డిమాండ్ నెలకొంది.రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల, వార్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని ఆశావహులు ప్రయత్నిస్తున్నారు. పంచాయతీ నిధులు, బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్,కార్యదర్శితో పాటు ఉప సర్పంచ్‌కు కూడా జాయింట్ చెక్ పవర్ ఉండటమే దీనికి ప్రధాన కారణం.మేజర్ పంచాయతీల్లో ఈ పదవి కోసం 10 లక్షల రూపాయల నుంచి 20 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసేందుకు కూడా వెనకాడటం లేదు.వార్డు సభ్యులను తమ వైపు తిప్పుకోవడానికి నిలబడే వార్డ్ సభ్యుడికి పెట్టుబడి మరియు భారీగా నగదు ఆఫర్లు కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఏమి జరుగుతుందో వేచి చూడాలి.



## ఆంబోత్ తండాలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆంబోత్ తండా గ్రామపంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు పోటీ లేకుండా ఆంబోత్ తండ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంబోత్ తండా సర్పంచుగా ఆంగోత్ సుగుణ సుఖ్య, ఉపసర్పంచుగా ఆంగోత్ శాంతి మంగ్త్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ సుగుణ సుఖ్య మాట్లాడుతూ ఆంబోత్ తండా సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే బాలునాయక్ ఆశీస్సులతో గ్రామంలోని రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఆధునీకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పవన్, మాజీ ఉపసర్పంచ్ బీక్య, బాబు, లస్కర్, ధాక్య, రత్య, రాజు, భావ్ సింగ్, లక్ష్మణ్, రాము, తీర్పు, చందర్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునుకుంట్ల నరేష్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** భూదాన్ పోచంపల్లి మండలం గౌస్ కొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునుకుంట్ల నరేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను విన్న అభ్యర్థి, సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు అభ్యర్థి కాసుల సంతోష గోవర్ధన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.



### సైదా రెడ్డి, రవీందర్ రెడ్డి చేసిన సేవలే

# సుభద్రమ్మ గెలుపుకు మార్గం




**చింతకాని , డిసెంబర్ 08 (జనంసాక్షి)**
రామకృష్ణాపురం గ్రామ రాజకీయాల్లో మరోసారి సైదా రెడ్డి పేరు వినిపిస్తోంది. గ్రామ అభివృద్ధికి పునాది వేసిన నాయకుడిగా ప్రజల మదిలో చిరస్మరణీయుడైన ఆయన చేసిన పనులు, ఆ సేవా మార్గంలో నడుస్తున్న కుటుంబ సభ్యుల కృషిఈ రెండు కలిసిపోవడంతో కురుగుంట్ల సుభద్రమ్మ సర్పంచ్ గెలుపు "తధ్యం"గా మారుతుందని గ్రామస్తుల అభిప్రాయ పడుతున్నారు.సర్పంచిగా పనిచేసిన కాలంలో సైదా రెడ్డి చేసిన అభివృద్ధి గ్రామానికి కొత్త ఒరవడి తీసుకువచ్చింది. రామకృష్ణాపురం రహదారి విస్తరణ నుంచి పంచాయతీ కార్యాలయ నిర్మాణం వరకు గ్రామానికి అవసరమైన ప్రతి పనిని ఆయన ప్రాధాన్యతగా తీసుకున్నారు. కీర్తిశేషులు శెట్టి మనోహర విరాళంగా ఇచ్చిన స్థలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఘనత కూడా ఆయనదే. అదే కాలంలో పాఠశాల అదనపు గదులు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం చెంది రామకృష్ణాపురం గ్రామం ఒక కొత్త రూపాన్ని సంతరించుకుంది. ఆయన సేవా సంపదను కొనసాగిస్తూ ప్రజల పక్షాన నిలిచి, బడుగు బలహీన వర్గాలకు ఆదరణగా మారిన ఆయన కుమారుడు రవీందర్ రెడ్డి కూడా గ్రామ అభివృద్ధికి నిత్యం పరితపిస్తున్నాడు. చిన్న సమస్య నుంచి పెద్ద అవసరం వరకుప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గ్రామస్తులు ఆయనను ఆదరిస్తున్నారు.ఇప్పుడు ఆ సేవా పరంపరలో భాగంగా రవీందర్ రెడ్డి తల్లి కురుగుంట్ల సుభద్రమ్మ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. "సైదా రెడ్డి చేసిన అభివృద్ధి, రవీందర్ రెడ్డి చేస్తున్న సేవలుఈ రెండూ సుభద్రమ్మ గెలుపుకు రాజమార్గం" అని గామస్తులు స్పష్టం చేస్తున్నారు.గ్రామ సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తూ, ప్రతి ఇంటి మనసును గెలుచుకున్న రవీందర్ రెడ్డి కృషిని గుర్తుంచుకొని, సుభద్రమ్మకు ఉంగరం గుర్తుపై సంపూర్ణ మెజార్టీ ఇవ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. రామకృష్ణాపురం అభివృద్ధి పయనం మళ్లీ వేగం పందుకోవాలంటే ఈ ఎన్నిక ఎంతో కీలకం అవుతుందని గ్రామస్థులు చెబుతున్నారు.

# నువ్వా నేనా అన్నట్లు హెూరెత్తిస్తున్న ప్రచారం



**భద్రాచలం డిసెంబర్ 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం నువ్వా నేనా అన్నట్లు హెూరెత్తిస్తుంది. ఎన్నికలలో బి ఆర్ ఎస్, సిపిఎం, జిడిపి, ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, 20 వార్డులలో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. భద్రాచలం పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్ది అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని తద్వారా అభ్యర్థులను గెలిపించి గ్రామ సర్వతోముఖాభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న స్థానిక ఎన్నికల ప్రచారాలు మరింత ఊపు అందుకున్నాయి. ఎక్కడికక్కడే సమావేశాలు కార్నర్ మీటింగులు పెడుతూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఉద్యోగ ఉపాధి కల్పనకు ప్రోత్సాహం అందిస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు. గిరిజన హక్కులకు భంగం కలగకుండా గిరిజనేతరులు అందరు కూడా ప్రశాంతంగా జీవించేలా పట్టణం లో సహృద్భావ వాతావరణం కల్పిస్తామని చెబుతున్నారు. తమకు కేటాయించిన గుర్తులపై అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వరదల సమయంలో స్మశాన వాటికకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, పట్టణంలో వేరువేరు రోజుల్లో వారాంతపు సంతలను ఏర్పాటు చేస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూనం కష్ణ, 20 వార్డులలో పోటీలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం ముమ్మరం చేశారు. స్థానిక ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటే తద్వారా పట్టణం అభివృద్ధిపథం లో సాగుతుందని, గత పాలనువ్వా నేనా అన్నట్లు హెూరెత్తిస్తున్న ప్రచారం. కులు అభివృద్ధిని విస్మరించారని విమర్శిస్తున్నారు. భద్రాచలం గ్రామ పంచాయతీ ఓటర్లు తమ ఓటు హక్కును కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గ్రామ సమగ్ర అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇదిఇలాఉండగా తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి బలపరిచిన అభ్యర్థి హరిచంద్ర నాయక్ సైతం వాడవాడల ర్యాలీలు నిర్వహిస్తూ విస్తృతంగా పట్టణంలో పర్యటిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. తమ గెలుపు ద్వారా రామాలయం మరింత అభివృద్ధి చేస్తామని, మాలిక వసతులు కల్పిస్తామని హామీ ఇస్తున్నారు.



### ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి

# రాజకీయ పార్టీలు సహకరించాలి

### డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ ఐ పి. శ్రీనివాస్ రెడ్డిల సూచన



**టేకులపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించా లని ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ ఐ పి. శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఎన్నికల కోడ్, శాంతి భద్రతల పరిరక్ష ణలో భాగంగా సోమవారం సంపత్ నగర్ లో తన సిబ్బందితో కలిసి పర్య వేక్షించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వివిధ పార్టీల నాయకులు, ముఖ్య కార్యకర్తలతో డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ ఐ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షిం చేది లేదని స్పష్టం చేశారు.?పోలీసుల సూచనలు పాటిస్తూ,ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. సమస్యాత్మక అంశాలపై పోలీసులు నిఘా ఉంచారని, అందరూ బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలు పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎంఈఓను కలిసిన టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ



**బూర్గంపహాడ్ డిసెంబర్ 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బూర్గంపహాడ్ మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎం ఈ ఓ యదు సింహరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు బి. బాలు, ప్రధాన కార్యదర్శి ఎం. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తేజావత్ రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు పి. ఉమాదేవి, కోశాధికారి డిఏ రామకృష్ణ, మహిళా కార్యదర్శి ఎంజే విజయశ్రీ, మహిళా కన్వీనర్ బి అనిత, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్, ఆడిటర్ బి.శివరాం, కార్యదర్శులుగా ఎస్ జనార్ధన్, టీవీఎస్ ప్రసాద్, ఎం శేషాచార్యులు, పి సత్యనారాయణ, జె స్వర్ణకుమారి ఎన్నిక కాగా నూతన కమిటీతో కూడిన లిస్టును మండల విద్యాధికారి యదు సింహరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నూతన కమిటీ వారికి శుభాభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలమైన పాత్ర వహిస్తూ పని చేస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

### తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంధం సంతోష ఆంజనేయులు



**చౌటుప్పల్ డిసెంబర్ 8 (జనంసాక్షి)**
సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామం అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంధం సంతోష ఆంజనేయులు అన్నారు. సోమవారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించిన గంధం సంతోష, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామం వెనుకబడిందని వాపోయారు. గ్రామం అభివృద్ధి చెందాలన్న, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల వల్లగ్రామంలో ప్రతి ఇంటికి వెళితే ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం దగ్గరికి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లలేరని గ్రామంలో ఏ రకంగా అయినా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు. ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని, మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందనీ కావున పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధిని సాధిస్తానని తెలిపారు. వారితో పాటు ప్రచారంలో ఆకుల నర్సింగరావు,చెంచాల పోశయ్య, మట్టిపల్లి నరసింహ, ఏర్పుల లింగస్వామి, కంకణాల బాలయ్య, వర్కారి గణేష్, వెలుతురీ దినేష్ , గంధం వీరయ్య,మట్టిపల్లి రమేష్, వర్కారి రవి,మట్టిపల్లి దర్శన్, చెంచాల విష్ణు, సుమలత,వర్కారి యాదమ్మ, పగడాల సుభద్ర, వినోద వెలుతూరి అశ్విని, లవణం మాధవి, పగడాల రమాదేవి, బంధం భాగ్యమ్మ, ఆకుల అక్షర, ఢిల్లీ మాధవి, గంధం సీతమ్మ, పద్మ, మట్టపల్లి భారతమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బిఆర్ఎస్ బిజెపి బలపర్చిన అభ్యర్థును గెలిపించండి

## మాటూరు పేట లో ప్రచారం కొణిదెల నాగబాబు సతీమణి పద్మవతి

**మధిర, డిసెంబర్ 08 (జనంసాక్షి):** మధిర మండలం మాటూరుపేట జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి తోట దీపకల ని గెలిపించాలని కోరుతూ మాటూరు పేటలో కొణిదెల నాగబాబు సతీమణి పద్మవతి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపకారం చేయలేవు కానీ అపకారం చేయకూడదని ప్రజలకు చేసే సేవలోని చెప్పలేని ఆనందం తృప్తి ఉంటుందని జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ మాటూరుపేట గ్రామ జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తోట దీపకల గారిని ప్రజలకు మంచి చేయాలని ముందుకు వచ్చారనీ వారిని గెలిపించాలని కోరారు. దీపికల మాట్లాడుతూ సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే మాటూరు పేట అభివృద్ధికై ముందుకు నడుస్తానని జనసేన ఆశయాలతో ప్రజలకు చేదోడువాడగా ఉంటానని అనునిత్యం ప్రజల్లో ఉంటానని గ్రామంలో ఉన్న అనేక డ్రైనేజీ సమస్యలే కానీ అన్ని సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్, మండల నాయకులు భద్ర రామకృష్ణ జనసేన పార్టీ,



టిఆర్ఎస్ బిజెపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి పలువురి సస్పెండ్

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి):** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేస్తున్న అదే గ్రామానికి పలువురు నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. గ్రామానికి చెందిన గూడూరు ఉపేందర్, గూడూరు ఉమామహేశ్వరరావు, గుండాల ఎల్లయ్య, సూరిగి రాములును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. అదేవిధంగా బిరోలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి . వ్యతిరేకంగా పనిచేస్తున్న మిరియాల విక్రమ్ రెడ్డి, గుండ రఘురాం రెడ్డి, బత్తిని సీతారాములు, పానుగంటి పుల్లారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు.



## స్వేచ్ఛాయుత వాతావరణంలో

# ఎన్నికలు జరగాలి

**బూర్గంపహాడ్ డిసెంబర్ 08 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామ ప్రజలకు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తగు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతి యుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. ఎన్నికల్లో భాగంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి కానీ మీరు చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, ఎవరైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగబిక్షం, ట్రైనీ ఎస్ఐ దేవ్ సింగ్, తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంకమామిడి అభివృద్ధే నా లక్ష్యం

### కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మచ్చ శ్రీనివాస్



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):** వంకమామిడి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తన ప్రధాన ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న మచ్చ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ అభివృద్ధికి తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదల అత్యవసరమని, వాటిని ప్రాధాన్యతగా తీసుకుని పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. వంకమామిడిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. అంతేగాక వంకమామిడి నుంచి శేరిళ్ల వరకు తార రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు విస్తృత స్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నారని, ఈ ఎన్నికల్లో మచ్చ శ్రీనివాస్ సర్పంచ్ గా ఘన విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# పగలు వ్యవసాయ పనుల్లో నిమగ్నం రాత్రి సమయాల్లో రాజకీయాలు



**పెనుబల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి)** గ్రామాల్లో స్థానిక ఎన్నికల హడావుడి నెలకొన్నప్పటికీ రైతులు వ్యవసాయ పనుల్లో తీరిక లేకుండా గడుపుతున్నారు. పత్తి తీయడం, మిర్చి తోట పనులు, రబీ సీజన్లో వేసే వరి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. 15- 20 రోజుల క్రితమే ఖరీఫ్ వరి కోసిన రైతులు ఇప్పుడు రెండో పంట నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు, ఇటీవలే వరి కోసిన వారు నారుమళ్లు సిద్ధం చేసి, విత్తనాలను మొలక కట్టి నార్లు పోస్తున్నారు. సమయాను కూలంగా వ్యవసాయ పనులు చేయకపోతే సీజన్ దాటాక ఆ పనులు మొదలుపెట్టలేరు. దీంతో ఓటర్లను కలుసుకోవాలనుకునే నేతలు పొలం బాట పడుతున్నారు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న రైతులు రాత్రి వేళల్లో, ఖాళీ సమయాల్లో పాల్పంచుకుంటున్నారు.



# డివైడర్ నిర్మాణ పనుల్లో జాగ్రత్తలు తీసుకోండి

## ఎదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఏఐవైఎఫ్

**ఖమ్మం రూరల్,డిసెంబర్ 08(జనంసాక్షి):** జలగం నగర్ నుండి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు నిర్మాణం చేపడుతున్న డివైడర్ పనుల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ నాయకుడు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెద్ద తండాలోని ఎదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంకర, ఇసుక కుప్పలు రోడ్డుపై పోసి అలాగే వదిలేయడంతో రాత్రిపూట వాహనదారులు ప్రమాదాలకు లోనై తీవ్ర గాయాలు పాలవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు తక్షణమే తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఘనపరపు ఉపేందర్ మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిప్పనపల్లిలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం



**చంద్రుగొండ, డిసెంబర్ 8(జనంసాక్షి):** చంద్రుగొండ మండలం తప్పినపల్లిలో కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం చేపట్టింది. ఆ పార్టీ బలపరిచిన ధరావత్ రామారావు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా సోమవారం ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ధరావత్ రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలే తమ గెలుపుకు నాంది పలుకుతాయని భరోసా వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం అందిస్తూ ప్రజలకు చేరువైన కాంగ్రెస్ పార్టీ అది బలపరుస్తున్న అభ్యర్థిగా తాను పోటీలో ఉన్నట్లు తెలిపారు. తాను సర్పంచ్ గా గెలిపిస్తే తిప్పనపల్లి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంగించవద్దు డీఎస్పీ అబ్దుల్ రహమాన్

చంద్రుగొండ, డిసెంబర్ 8(జనంసాక్షి): అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎవరైనా ఉల్లంఘిస్తే కేసుల్లో ఇరుక్కునే అవకాశం ఉందని డీఎస్పీ అబ్దుల్ రహమాన్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. సోమవారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం రైతు వేదికలో మండలంలో వివిధ పంచాయతీలో పోటీలు చేస్తున్న అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలాగా ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లను మభ్యపెట్టకుండా, బెదిరించకుండా ఓట్లు అభ్యర్థిన చేయాలని తెలుపుతూ అటువంటివి గనుక చేసినట్లయితే ఉల్లంఘన కింద వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ అబ్జర్వర్ లావణ్య ఎంపీడీవో అశోక్ తహసిల్దార్ సంధ్యారాణి జూలూరుపాడు సిఐ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల చిత్రహింసతోనే రాజేష్ మరణం



- న్యాయం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేటీఆర్ ను కలుస్తా..
- ఎస్పీ కి మరోసారి ఫిర్యాదు..
- బుధవారం సూర్యాపేటలో రౌండ్ టేబుల్ సమావేశం..
- మంత్రి ఉత్తమ్ స్పందిస్తాడనే నమ్మకం ఉంది..
- తాడోపేడో తేల్చుకునేందుకు కార్యాచరణ రూపకల్పన..
- కోదాడలో విలేకరులతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ..

**కోదాడ,( జనంసాక్షి):**
కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసలతోనే దుర్మరణం పాలయ్యారని ఆయన మృతికి కారణమైన పోలీసులను అరెస్టు చేసేంతవరకు దశలవారీగా ఉద్యమాలు నిర్వహించి, అప్పటికీ న్యాయం జరగకపోతే తమ జాతి హక్కుల పరిరక్షణకు, ఉనికిని కాపాడుకునేందుకు ఇక ముఖ్యమంత్రి రేవంత్ తో రాజకీయ యుద్ధమేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. సోమవారం కోదాడ వర్తక సంఘం ఆవరణలో ఆయన సంఘ ముఖ్య నాయకులతో కలిసి రాజేష్ మృతి పై పలు అనుమానాలు లేవనెత్తుతూ విలేకరులతో సుదీర్ఘంగా వివరిస్తూ మాట్లాడారు. రాజకీయ ఒత్తిడి, ఏ కారణమో కానీ దోషులను కాపాడుకునేందుకు కుట్ర జరుగుతుందని అదే వారి సామాజిక వర్గం అయితే ఇప్పటికే కేసులు బనాయించే వారని పేర్కొన్నారు. రాజేష్ తల్లితో మరోసారి ఎస్పీకి ఫిర్యాదు చేసి బుధవారం సూర్యాపేట లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి దోషులను శిక్షించకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ ను కలుస్తానని సిపిఐ, సిపిఎం తదితర ప్రధాన పార్టీల నాయకులను కలసి మద్దతు కోరతానన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ అవినీతి వ్యవహారంపై నవంబర్ 5 న తీసుకెళ్లిన రాజేష్ చివరకు శవంగా ఇంటికి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాజేష్ మృతికి పోలీసులే కారణమని ఆయన పలు అనుమానాలను లేవనెత్తారు. నవంబర్ 4న కేసు నమోదు చేసి అరెస్టు చేసి జామీనుపై వదిలివేసి 5న తిరిగి పోలీసులు తీసుకువెళ్లి 10న శవంగా అప్పగించారు అన్నారు.. పోలీస్ స్టేషన్లో భోజనం ఇచ్చేందుకు వెళ్లినప్పుడు కూడా తన కుమారుని చూపించలేదని. ఒక అజ్ఞాత వ్యక్తి వెనుక బైక్ పై తాను పనిచేసే బంకు వద్దకు వెళ్లాడని బైక్ డ్రైవింగ్ చేసే వ్యక్తి ఎవరో ఇప్పటికీ పోలీసుల నిర్ధారించలేదన్నారు. ఇప్పటికే కోదాడ పోలీసులకు జిల్లా ఎస్పీకి రాజేష్ తల్లి దోషులను శిక్షించాలని చేసినప్పటికీ ఫలితాలు లభించలేదని ఇక మంగళవారం మరోసారి ఎస్పీకి ఆమె ఫిర్యాదు చేస్తుందని బుధవారం సూర్యాపేటలో అన్ని పార్టీల నాయకులు సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మందకృష్ణ మాదిగ స్పష్టీకరించారు. కోదాడ ,హుజూర్నగర్ నియోజకవర్గాలకు బాధ్యుడైన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలుస్తానని, దోషులను శిక్షించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు చొరవ చూపుతారనే నమ్మకం ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో భువనగిరి ప్రాంతంలో లాకప్ లో మృతి చెందిన మరియమ్మ విషయమై పిసిసి అధ్యక్షుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి దుర్ఘటనను ఖండించడంతోపాటు గవర్నర్ కు లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు రాజేశ మృతి పై వాస్తవాలేంటో పోలీసులు వివరణ ఇవ్వకపోవడం వెనుక రహస్యం ఏమిటో అర్థం కావడం లేదని.తాము చేసిన తప్పును సరిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయకపోవడం విచారకం˘మన్నారు. రాజేష్ మృతి పై ఆందోళనలు నిర్వహించ కుండా స్థానిక ఎన్నికల పేరుతో జిల్లా ఎస్పీ 30 యాక్ట్ ను అమలుపరుస్తున్నారని. ఈ యాక్టు తెలంగాణ రాష్ట్రంలో ఒక ఈ జిల్లాకే ఎందుకు వర్తింపజేయడం వారికే తెలుసు అన్నారు.ఎస్సీ ఎస్టీ చట్టాలకు సంబంధిం చి ఫిర్యాదు చేయగానే ఎలాంటి వివరాలాడకుండా తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు నిబంధన ఇక్కడ పోలీసులకు వర్తించకపోవడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. కోదాడ నుంచి సూర్యాపేట జిల్లా ఇక మిగిలిన ప్రాంతంలో పాటు రాష్ట్రవ్యాప్తంగా తమ జాతి ఉనికిని కాపాడుకునేందుకు. దోషులకు శిక్ష పడేదాకా కార్యాచరణ రూపకల్పన చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరీ వెంకటేశ్వర్లు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు ,నాయకులు కొండపల్లి ఆంజనేయులు ,కోటేష్ సత్యరాజు, కనకయ్య, నాగరాజు, శ్రీను ,సూరి ,నవీన్, సాయి, టిఆర్ఎస్ నాయకులు లలిత ,చీమ శ్రీనివాస్ ,సుందర్ బాబు నరసయ్య సామాజిక కార్యకర్త శైలజ పాల్గొన్నారు.

## పలువురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు

**చింతలపాలెం(జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం, కృష్ణాపురం గ్రామం లో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి మొత్తం 22 మంది వ్యక్తులు బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించారని గుర్తించారు.ఎన్నికల సందర్భంగా కృష్ణాపురంలో రెండు వేర్వేరు వర్గాల మధ్య విభేదాలు తలెత్తి, పరస్పరం దాడులు చేసుకున్న సంఘటనపై చింతలపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు,భవిష్యత్తులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.రెండు వర్గాలలో ఒక్కొక వర్గం నుండి 11 మంది చొప్పున మొత్తం 22 మందిని హుజూర్నగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎదుట సత్ప్రవర్తన బైండోవర్ చేయించారు.ఎన్నికల ముగింపు వరకు వారు కొన్ని నిర్దిష్ట ఆంక్షలకు లోబడి ఉండాలని , శాంతి యుతంగా వ్యవహరిం చాలని ఆర్డిఓ ఉత్తర్వులు జారీ చేశారు .శాంతి భద్రతల చర్యలలో భాగంగా ముందు జాగ్రత్తగా, ఇదే 22 మందిని మండల తహసీల్దార్ సమక్షంలో కూడా బైండోవర్ చేయించారు.నిబంధనలు పాటిస్తామని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలకు, జరిమానాలకు అంగీకరిస్తామని వారు లిఖితపూర్వకంగా వ్రాసి సంతకాలు చేశారు. వీరిపై గతంలో కూడా బైండ్ వర్ కేసులు ఉన్నప్పటికీ, శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ల సమయంలో ఈ వ్యక్తులు బైండోవర్ నిబంధనలను ఉల్లం ఘించినట్లు పోలీసులు నిర్ధారించారు.దీంతో గతంలో బైండోవర్ కేసు సమయంలో వారు అంగీకరించిన విధంగా ఒక్కొక్క వ్యక్తి (Rs-200000 /-) రెండు లక్షల రూపాయల జరిమానా రుసుమును విధించాలని




కోరుతూ చింతలపాలెం సబ్-ఇన్స్పెక్టర్ N. సందీప్ రెడ్డి తాసిల్దార్ కు నివేదిక సమర్పించారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ, చింతలపాలెం మండల ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ,ఎవరైనా గొడవలకు లేదా ఘర్షణలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

### ముదిగొండ ఆంజనేయులు



**చండూర్ డిసెంబర్ 8 (జనంసాక్షి)**
చండూరు మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో బీ.ఆర్.ఎస్, బీ.జే.పీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముదిగొండ ఆంజనేయులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పాటు గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. తనకు ఓటు వేసే బ్యాలెట్ పత్రంలోని బ్యాట్ గుర్తుపై ఓటర్లు తమ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించాలని కోరారు.

## అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కుటుంబం

### వంతులు వేసుకుని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం



**మిర్యాలగూడ, డిసెంబర్ 08,( జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తోపాటు కుటుంబ సభ్యులంతా మండలాల వారీగా వంతులు వేసుకుని మరీ గ్రామ గ్రామాన అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం లో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ వేములపల్లి మండలంలో, ఆయన సతీమణి మాధవి దామరచర్ల మండలంలో, పెద్ద కుమారుడు సాయి ప్రసన్న కుమార్ మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. పేదల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ,వడ్డీ లేని రుణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలనలో కాంగ్రెస్ దూసుకుపోతుందన్నారు. మరిన్ని పథకాలను అమలు చేసేందుకు, గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీకి దన్నుగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యులైన అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జోరందుకున్న మొదటి విడత ఎన్నికల ప్రచారం

టీ తాగి ప్రచారానికి వెళ్తున్నారు. 9 గంటల వరకు తిరిగిన తరువాత బయట నుంచి తెప్పించిన టిఫిన్ లేదంటే పోటీ చేసే అభ్యర్థుల ఇళ్ల వద్ద ఉప్మా లేదా ఉగ్గాని వంటి టిఫిన్లు వెంట తిరిగిన వాళ్లకు పెడుతున్నారు. తరువాత మళ్లీ ప్రచారం చేశాక, మధ్యాహ్నం భోజనం చేయిస్తున్నారు. 3 గంటలకు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతున్నారు. సాయంత్రం 6 గంటలకు మళ్లీ ప్రచారం ప్రారంభిస్తున్నారు. 9 గంటల వరకు ప్రచారం చేశాక, ఇంటికి వెళ్ళేవారికి ఒక క్వార్టర్ ఇచ్చి పంపుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం కన్నా సాయంత్రం ప్రచారానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వెంట తిరిగే మహిళకు రోజూ రూ.300 నుంచి రూ.400 చొప్పున కూలీ మాట్లాడుకుంటున్నారు. చండూరు మండలంలోని అన్ని గ్రామాలలో దాదాపుగా ఇదేరకమైన ప్రచారం సాగుతోంది.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**సూర్యాపేట (జనంసాక్షి):**
డాని చెస్ అకాడమీ హైదరాబాద్ కూకట్ పల్లి వారు నిజాంపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో సూర్యాపేట రాడికల్ చెస్ అకాడమీకి చెందిన మల్లికంటి హేమాన్ష్ ఓపెన్ కేటగిరి అండర్- 6 విభాగంలో మొదటి బహుమతి, జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతి, ఓపెన్ విభాగంలో బొడ్డు రితీష్ నందన్ అండర్ - 7లో మొదటి బహుమతి, జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. జూనియర్స్ విభాగంలో అండర్ 9 కేటగిరిలో జి.జిగ్నేశ్ దేవ్ వర్మ ప్రథమ బహుమతిని గెలుపొందారని వారి కోచ్ ఎడవెల్లి అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు.



# ప్రజా సేవలో.. కోడాలకు ఎవరూ లేరు సాటి..

## కరోనా సమయంలో ఆపద్బాంధవుడుగా వెంకట్ రెడ్డి

- నిత్యం ప్రజా సేవలో కొడాల బ్రదర్స్..
- పదవి లేకున్నా ప్రజల కోసమే వెతుకులాట..



**మర్రిగూడ, డిసెంబర్ 8 (జనం సాక్షి) :**

ప్రజలంటే వారికి ఎనలేని ప్రేమ.. నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం ముందేసుకుంటూ, పేదలకు అండగా నిలుస్తారు కొడాల బ్రదర్స్.. పదవులు లేకున్నా, ప్రజా క్షేత్రంలో మెదిలే కొడాల వెంకట్ రెడ్డి, అల్వాల్ రెడ్డిలు చేసిన సేవలు అంతాఇంతా కాదనే చెప్పుకోవాలి.. ప్రజల ప్రాణాలను కాటువేసే కరోనా సమయంలో కూడా, కుటుంబం మొత్తం ప్రజల ప్రాణాల కోసం పాకులాడారు.. నిత్యావసర వస్తువులు పంపిణి చేస్తూ సేవా గుణాన్ని చాటారు.. ఆపద సమయంలో ఆ అన్నదమ్ముల అభయహస్తం, ఎందరినో కాపాడింది.. సమయం దొరికితే చాలు, ప్రజలకు ఏదో ఒకటి చెయ్యాలని ఆలోచించే కొడాల వెంకట్ రెడ్డి, స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా నిలిచారు. సర్పంచ్ గా ప్రజలకు మరింత చేరువై, అభివృద్ధికి తోడ్పాటుకై శ్రమిస్తున్నాడు. గ్రామంలో ప్రచారం చేస్తున్న కొడాలకు జనం నిరాజనాలు పడుతున్నారు. ఆపదలో ఆదుకునే నేతను, అందెలం ఎక్కించాలని ఆలోచిస్తున్నారు. పదవి లేకున్నా ప్రాణంలా ప్రజలను కాపాడుతూ వస్తున్నారు కొడాల బ్రదర్స్.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో, ముందడుగు వేస్తూ స్థానిక సమరంలో నిలుచున్నాడు.. ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధికి, మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజలను కాపాడుకుంటానని వెంకట్ రెడ్డి అంటున్నారు.. తనకు కేటాయించిన లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరుతున్నాడు.. ఆయన చేసిన సేవలను నెమరేసుకుంటూ, ఆయన వెంటే నడుస్తున్నారు ప్రజలు. వెంకట్ రెడ్డి గెలుపుతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గ్రామ అబివృద్ధి కోసం నిత్యం తపన పడే వ్యక్తి

# గ్రామ సేవకుడు వీరమల్ల శిరీష లోకేష్‌గౌడ్

### ప్రజాసేవే పరమార్ధంగా..

### నిత్యం ప్రజా సేవ కోసం పరితపించే వ్యక్తిత్వం

- గ్రామ అభివృద్ధి కోసం నిత్యం తపన పడే వ్యక్తి..
- విద్యావంతురాలని సర్పంచ్ గా ఎన్నుకోవాలి
- మర్రిగూడ సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్



**మర్రిగూడ, డిసెంబర్ 8 (జనం సాక్షి) :**

గ్రామ అభివృద్ధి కోసం నిత్యం తపన పడే వ్యక్తి గ్రామ సేవకుడు, ప్రజాసేవే పరమార్ధంగా నిత్యం ప్రజాసేవ కోసం పరితపించే వ్యక్తిత్వం గ్రామానికి సేవ చేయాలంటే ముందుండే వ్యక్తి  అభివృద్ధి కోసం తపనపడే వ్యక్తి. గ్రామ అభివృద్ధి చెందాలంటే విద్యావంతురాలిని  సర్పంచ్‌గా ఎన్నుకోవాలని మర్రిగూడ సర్పంచ్ అభ్యర్థి వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. మరిగూడ గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని,గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాలు,సిసి రోడ్లు, మంచినీటి వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతామని గ్రామ అభివృద్ధి చెందాలంటే విద్యావంతురాలైన వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ ను కత్తెర గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మర్రిగూడ ప్రజలను కోరారు.

# తమ్మడపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యం



- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా....
- తమ్మడపల్లి సర్పంచ్ అభ్యర్థి కమ్మ చిచ్చు వెంకటేష్

**మర్రిగూడ, డిసెంబర్ 8 (జనం సాక్షి) :**

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.. తమ్మడపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని గ్రామంలో మౌలిక సదుపాయాలైన గ్రామరక్షణకై సీసీ కెమెరాలు, మంచినీటి వ్యవస్థ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, గ్రామంలోని నక్షబాటలను వినియోగంలోకి తీసుకొస్తారని గ్రామ ప్రజలకు నిత్య మందుబాట్లు ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని విద్యావేత్త అయిన తనను  ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తమ్మడపల్లి సర్పంచ్ అభ్యర్థి తమ చిచ్చు వెంకటేష్ గ్రామ ప్రజలను కోరుతున్నారు.